**పత్రికాప్రకటన** **కాకినాడ, అక్టోబరు 30, 2019.**

**నిజాయితీ మన జీవన శైలి కావాలి.**

**విజిలెన్స్ వారోత్సవ కార్యక్రమాల్లో జేసి లక్ష్మీశ.**

అవినీతి రహిత సమాజం కోసం నిజాయతీ మన జీవన శైలి కావాలని జిల్లా జాయింట్ కలక్టరు లక్ష్మీశ పిలుపునిచ్చారు. జిల్లాలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజిలెన్స్ వారోత్సవాలు సందర్భంగా బుధవారంనాడు కలక్టరేటు విధాన గౌతమీ హాలు లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలక్టరు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల ఆస్తులను రక్షించుట ప్రభుత్వ బాధ్యతని ప్రజల ఆస్తులు పరిరక్షణ మరియు మెరుగైన సేవలు అందించుట కోసం ప్రభుత్వం వివిధ శాఖలను ఏర్పాటు చేసిందని, వీటిలో పని చేసే ఉద్యోగులు నిబద్ధత, జావాబుదారి తనం, నిజాయితీ మరియు పారదర్శకతతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజలందరూ అవినీతి రహిత సమాజాన్ని నిర్మించుకొని, దీనిని భావితరాలకు అందించవల్సిన బాధ్యత అందరిపై ఉందని, తద్వారా భవిష్యత్ తరాలు కూడా సమసమాజాన్ని కలిగి ఉంటారన్నారు. అవినీతిని అన్ని స్థాయిలలో పూర్తిగా అరికట్టాలని, ఈ మేరకు రూపొందించిన చట్టాలను కూడా పూర్తి స్థాయి లో అమలు చేయాలన్నారు. అవినీతి నిర్మూలన పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జేసి వివరించారు.

ఈ కార్యక్రమంలో రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారి యు.రవి ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 28వ తేదీ నుండి నవంబరు 2వ తేదీ వరకు విజిలెన్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అరికట్టడం ప్రజలకు మెరుగైన సేవలు అందించడం వంటి అంశాల పై శాఖ దృష్టి పెడుతుందని, జిల్లాలో 17-18 సం.ల్లో 305 కోట్లు, 18-19 సం. 230 కోట్లు , 19-20 సం.లో 245 .73 కోట్ల మేర ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం కాకుండా చేయడం జరిగిందన్నారు. అదే విధంగా జిల్లాలో 69 అనధికార లేఅవుట్లను గుర్తించి 23.55 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నిధులు జమ చేయించామని, 31 లక్షలు విలువైన 83 క్వింటాళ్ళ రేషన్ బియ్యం తరలింపును గుర్తించి వారి పై కేసులు నమోదు చేశామన్నారు. జిల్లాలోని 38.84 లక్షలు రూపాయలు విలువైన 384 మెట్రిక్ టన్నుల అనధికార ఎరువులను కూడా గుర్తించామన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు మాట్లాడుతూ ఉద్యోగి నైతిక విలువల మీద అతని భవిష్యత్ ఆధారపడి ఉంటుందని ఉద్యోగి ఖచ్చితంగా అవినీతికి తావు లేకుండా పని చేయాలన్నారు. ఉద్యోగ పరిమితిలో నిబంధనలకనుగుణంగా పని చేయాలని

అప్పుడే ఉద్యోగికి న్యాయం , సమాజానికి మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. అవినీతి రహితంగా పని చేసినప్పుడే దేశ ఆర్థిక వనరులు సద్వినియోగం అవుతాయన్నారు. ఉద్యోగులు జవాబుదారీ తనంతో ప్రజలకు బాధ్యతగా పని చేయాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సమాచార శాఖ ఉపసంచాలకులు యం.ఫ్రాన్సిస్ మాట్లాడుతూ సమాజంలో నివసిస్తున్న వారు మంచిగా ఉండాలని, మన వరకు మంచి జరిగితే చాలు అనిఆలోచించకుండా అందరూ బాగుండాలి, అందులో నేనుండాలని యోచన చేయాలన్నారు. అవినీతి ఏ స్థాయిలో ఉండకూడదని ముఖ్యమంత్రివర్యులు తెలియజేస్తున్నారని ఉపసంచాలకులు తెలిపారు. సాధారణ ప్రజలకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందజేసి ఉద్యోగులు సేవా భావంతో పని చేసి వారికి సహకరించాలన్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు వచ్చినప్పుడు వారిని పట్టించుకొని, పనులు చేయాలని తెలిపారు. ఉద్యోగికి ప్రభుత్వం జీతం ఇస్తుందని, కష్టపడి పని చేసి సంపాదించుకోవాలన్నారు. సమాజంలోఉన్నప్పుడు మనకు అప్పజెప్పిన పనిని నైతిక బాధ్యతగా పని చేయాలని ఆయన తెలిపారు. ఉద్యోగులు వారికి అప్పగించిన పనిని క్రమ శిక్షణ, నిజాయితీ, అంకిత భావంతో పని చేయాలన్నారు.

చివరిగా జాయింట్ కలక్టరు జి.లక్ష్మీశ, రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారి యు.రవిప్రకాశ్ తదితరులు విజిలెన్స్ , ఎన్ ఫోర్స్ మెంట్ వారోత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో విజిలెస్, ఎన్స్ ఫోర్స్ మెంటు డి.ఎస్.పి.ముత్యాల రాజు, డిఇ గుత్తి కృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )